# మాఘమాసప్రాశస్త్యం

పన్నెండు మాసాలలో మాఘమాసం అతి పవిత్రమైనది. అఘము లను (అంటే పాపాలను) పోగొట్టే మాసం ఇది. ఈ నెలలో చంద్రుడు మఖ నక్షత్రం తో కూడి ఉంటాడు. కార్తీక మాసం లాగానే ఈ మాసం కూడా శివ కేశవు లిద్దరికీ ప్రీతికరమైన మాసం. కార్తీక మాసం దీపప్రజ్వలనానికెంత మంచిదో మాఘమాసం స్నానానికంత శ్రేష్ఠమైనది. ప్రాతఃకాలాన నక్షత్రాలు న్నప్పుడు చేసే స్నానం ఉత్తమమైనది. సూర్యోదయ కాలంలో నక్షత్రాలు లేనప్పుడు  చేయడం మధ్యమం. సూర్యోదయం తరవాత చేసే స్నానం నిష్ప్రయోజనం.సాధారణంగా నదిలో చేసే స్నానమే మంచిదని చెబుతారు. వీలు లేనప్పుడు 'గంగేచ యమునేచైవ...' అని గంగాయమునా - సరస్వతీ పుణ్యనదులను స్మరించుకుంటూ ఇంట్లోనైనా స్నానం చేయవచ్చు.  ఈ మాఘమాసస్నానం వల్ల  ముక్కోటి దేవతలూ సంతుష్టులై సకల సౌభాగ్యా లను, అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తారని నమ్మిక.  ముఖ్యంగా మాఘస్నానం చిరాయువు. సంపద, ఆరోగ్యం, సౌజన్యం, సౌశీల్యం , సత్సంతానం మొద లైనవన్నీ ప్రసాదిస్తుందంటారు.  సూర్యుడు మకరరాశిలో ఉండగా చేసే స్నానం అనంతమైన సత్ఫలితాలి స్తుందంటారు. మాఘంలో మొదటిరోజు న చేసే స్నానంవల్ల సర్వపాపాలూ నశిస్తాయని నమ్ముతారు. రెండోనాటి స్నానం వల్ల వైకుంఠప్రాప్తికి అర్హత లభిస్తుంది, మూడోనాటి స్నానం వల్ల అనంతమైన పుణ్యప్రాప్తి.  మాఘపూర్ణిమనాడు చేసే స్నానం అత్యంత మహిమకలది. ఆ రోజున విష్ణుమూర్తిని పూజించి, బియ్యం, బెల్లం వేసిన పాయసాన్ని నైవేద్యం పెట్టి దానధర్మాదులు చేసి నట్లయితే అకాల

మృత్యుభయం తొలగుతుందంటారు. మాఘ శుద్ధ ఏకాదశినాడు భీముడు ఏకాదశీవ్రతంచేసి కౌరవులను జయించాడు. మాఘమాసంలో పరమశివు డికి అభిషేకం చేసి, అర్చించి శివాలయంలో ప్రదోషకాలంలో దీపారాధన చేసినట్లయితే దీర్ఘాయువుతో సుఖశాంతులతో వర్ధిల్లుతారు. మార్కండే యుని కథే ఇందుకు నిదర్శనం.

ఆ రోజున పుష్యమీ నక్షత్రం కలిస్తే మరింత పుణ్యవంతమైనరోజు. మాఘ ఆదివారాలు చాలా శక్తిమంతమైన దినాలు. మాఘస్నానాలు చేసే వారు తలకు నూనె రాసుకోరు. మద్యం, మాంసం , మసాల దినుసులకు దూరంగా ఉంటారు. సూర్యోపాసన (ఆదిత్య హృదయ పఠనం చేస్తారు. క్షీరాన్ననివేదన భాస్కరునికి చేస్తారు. మాఘశుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు శ్యామలా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటారు. మాఘశుద్ధ చవి తినాడు గణపతిని పూజించటం చాలా శ్రేష్ఠం. దీనికే కుందచతుర్థి అని మరో పేరు కూడా ఉంది. శివుణ్ణి కుంద పుష్పాలతో (మల్లెలతో) అర్చించి రాత్రి జాగారం చేస్తే సకలైశ్వర్యాలూ లభిస్తాయని నమ్మిక. నువ్వుల దానం చేస్తారు. మాఘశుద్ధ పంచమిని శ్రీపంచమి, 'మదన పంచమి' అని కూడా వ్యవహరిస్తారు. ఇది సరస్వతీదేవి జన్మదినం. ఈ రోజున సరస్వతీ దేవినీ, రతీ మన్మథుల్ని పూజించటం పరిపాటి. శుద్ధసప్తమిని రథసప్తమి అని పిలుస్తారు.

రథసప్తమినాడు జిల్లేడాకులను తలపై, భుజాలపై ఉంచుకుని స్నానం చేస్తూ ఈ శ్లోకం చదివితే ఏడు జన్మలనుండి వెన్నంటే పాపాలు నశిస్తాయి.

యద్యజ్జన్మ కృతం పాపం మయా సప్తసు జన్మసు
తస్య రోగం చ శోకం చ సమస్తం హంతు సప్తమీ ॥

ఈ రోజున సూర్యుడికి పరమాన్నం నివేదించడం ఆచారం.

అగస్త్యమహర్షి శ్రీరాముడికి ఉపదేశించిన మహామంత్రం ఆదిత్య హృద యాన్ని తప్పక పారాయణ చేస్తే మంచిది. ఈ రోజు నుంచి ముత్తయిదు

వలు సంవత్సరంపాటు ఉదయ కుంకుమ వ్రతం చేస్తారు. మాఘశుద్ధ అష్టమి భీష్మాష్టమి భీష్మపితామహుడు మోక్షప్రాప్తిని పొందిన పర్వదినం. భీష్మనిర్యాణం తరవాత వచ్చే ఏకాదశి భీష్మ ఏకాదశి. శుద్ధద్వాదశినాడు వరాహరూపంలో ఉన్న శ్రీమహావిష్ణువునీరోజున భక్తి ప్రపత్తులతో పూజి స్తారు.  ఈ రోజు విష్ణు సహస్రనామ పారాయణ చేస్తారు. ఏకాదశినాడు ఉపవాసం చేసి ద్వాదశినాడు వ్రతం చేసుకుని భోజనం పెడతారు. మాఘ పౌర్ణమి అన్ని రోజుల్లో కెల్లా అత్యంత శ్రేష్ఠమైనది. దీన్ని 'మహామాఘి' అని కూడా పిలుస్తారు!  బహుళ చతుర్థిని 'సంకటహర చతుర్థి' అని అంటారు. ఈ రోజు వినాయకుణ్ని పూజిస్తే సకల కష్టాలు దూరమవుతాయంటారు. 'విజయ ఏకాదశి' విష్ణువుకత్యంత ప్రీతికరం. బహుళ చతుర్దశి మహాశివ రాత్రి. పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిపే రోజు.  శివరాత్రినాడు నమ కచమకాలతో అభిషేకం,  బిళ్వ దళాలతో పూజ, ఉపవాసం, జాగరణ చేస్తే మహాశివుడు మోక్షాన్ని ప్రసాదిస్తాడంటారు.  అమావాస్యనాడు స్వర్గ స్తులైన పితృదేవతలకు తర్పణాలు వదిలే ఆనవాయితీ కూడా ఉంది.

***